www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం   తెలుగు దినపత్రిక

సంపుటి - 3   సంచిక -323   శనివారం 28 ఫిబ్రవరి 2026   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజీలు -8   వెల - 3/-   01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం   తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## ప్రజాస్వామ్య మార్గంలోనే
# సేవలందించగలం

**లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలతో సీఎం రేవంత్‌రెడ్డి**

**ముఖ్యమంత్రితో భేటీ అయిన మావోయిస్టు నేతలు**

హైదరాబాద్ **ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
హింసాయుత మార్గంలో ఏమీ సాధించలేమనీ, ప్రజాస్వామ్య మార్గంలోనే శాంతియుతంగా ప్రజలకు సేవలందించడానికి వీలవుతుందనీ, ఆ మార్గాన్ని మావోయిస్టులు ఎంచుకున్నందుకు అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సచివాలయంలో ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు పిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మరో కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు రాష్ట్ర మాజీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న, కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు, మరో కేంద్రకమిటీ సభ్యురాలు సుజాతలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో సీఎం పలు అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు,



మిగతా 2లో.

## లిక్కర్ పాలసీ కేసులో
# ఆధారాల్లేవ్

**కేజ్రీవాల్, సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మందికి క్లీన్‌చిట్**

**విచారణాధికారిపై శాఖాపరమైన విచారణకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఆదేశం**

**ఢిల్లీ హైకోర్టులో అప్పీలు చేస్తామన్న సీబీఐ**





న్యూఢిల్లీ **ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
లిక్కర్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో ఎలాంటి ఆధారాలు లేవని సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు చెప్పింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, అమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆప్ నేత మనీశ్ సిసోడియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఆమె ఆడిటర్ బుచ్చిబాబు సహా 23 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. కేసు విచారణలో సీబీఐ వ్యవహరించిన తీరును రౌస్ అవెన్యూ కోర్టు(సీబీఐ ప్రత్యేక కోర్టు)ల ప్రత్యేక న్యాయమూర్తి

మిగతా 2లో.

# ఏపీ సీఎస్‌గా సాయిప్రసాద్.. నేడు బాధ్యతలు



**నేటితో ముగుస్తున్న విజయానంద్ పదవీ కాలం**

**కొత్త సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించనున్న సాయిప్రసాద్**

**సాయిప్రసాద్ 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి**

అమరావతి,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి. సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ పదవీ కాలం రేపటితో (ఫిబ్రవరి 28) ముగియనుంది. ఈ నేపథ్యంలో, విజయానంద్ స్థానంలో సాయిప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా

మిగతా 2లో.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

**పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం**

**రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్**

హైదరాబాద్,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి

మిగతా 2లో.




## రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

**భర్తతో మానసికంగా ఐదేళ్లుగా దూరంగా ఉన్నట్లు సంగీత వెల్లడి**

**చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు**

**రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు**



2లో.

# జీఐ ఆన్ వీల్స్..

బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన

జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు

జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం



2 లో

## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

**కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన**

**హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు**

**అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన**

**మున్సిపల్ శాఖపై సమీక్షలో సింఎం రేవంత్**

2లో.




# సౌందర్ రాజన్ మృతి

## సింఎం రేవంత్ సంతాపం

**సంతాపం ప్రకటించిన మాజీ సింఎం జగన్**

హైదారాబాద్,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.



# ఏపీ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి..

**జస్టిస్ లీసా గిల్ నియామకానికి కొలీజియం గ్రీన్ సిగ్నల్!**

**కేంద్రానికి జస్టిస్ లీసా గిల్ పేరును సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం**

**ప్రస్తుతం పంజాబ్ - హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ లీసా**

**మద్రాస్ హైకోర్టు సీజేగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ పేరు సిఫారసు**

అమరావతి,,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) సరికొత్త చరిత్రకు సిద్ధమవుతోంది. ఏపీ హైకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా (సీజే) జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి కీలక సిఫారసు చేసింది. ప్రస్తుతం ఆమె పంజాబ్ - హర్యానా హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు



# జీఐ ఆన్ వీల్స్..



హైదరాబాద్,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,** దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం

కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷బిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య మార్గంలోనే సేవలందించగలం

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ విజరుకుమార్, ఎస్ఐబీ ఐజీ బీ సుమతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావోయిస్టు మాజీ అగ్రనేతలను ఆప్యాయంగా పలుకరించిన ముఖ్యమంత్రి వారు ప్రజాస్వామ్యయుతంగా తమ భవిష్యత్ జీవితాన్ని గడపడానికి అజ్ఞాతం వీడి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదే దారిలో మిగితా వారు కూడా వెలుపలికి రావాలని విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణం గా మావోయిస్టులు తమ పంథాను మార్చుకుని ప్రజాస్వామ్య మార్గంలో ప్రజలకు సేవ చేసుకోవడానికి అనేక మార్గాలున్నాయని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టుల పునరావాసం కోసం, వారు సభ్య సమాజంలో గౌరవప్రదంగా నూతన జీవితాన్ని గడపడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న మావోయిస్టు పునరావాస పథకాలను పరిశీలించి మరింతగా ఈ సహాయాన్ని పెంచడానికి కూడా తాము ఆలోచన చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్నేహపూరిత వాతావరణంలో సాగిన ఈ సమావేశంలో ఒక్కో మావోయిస్టు నాయకునితో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించారు. లొంగిపోయిన మావోయిస్టులు తమకు ఒక్కొక్కరికి ఐదెకరాల భూమిని కేటాయించాలని కోరగాడ అది సాధ్యం కాదని సీఎం తోసిపుచ్చారు. అలాంటప్పుడు ఒక్కొక్కరికి కోటి రూపాయల రివార్డును ఇవ్వాలని అడగ్గాడ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జైళ్లలో మగ్గుతున్నమావోయిస్టులను కలిసేందుకు తమకు అనుమతివ్వాలని కోరగాడ. దాందేముంది, తప్పకుండా అవకాశం కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మావోయిస్టు పునరావాస పథకాలకు ఆకర్షితులై ఇప్పటి వరకు 598 మంది మావోయిస్టులు లొంగుబాటులో నడిచారని వివరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రస్తుతం నలుగురు అగ్రనేతలు జనజీవన స్రవంతిలో కలవడానికి వెలుపలికి వచ్చారని తెలిపారు

# లిక్కర్ పాలసీ కేసులో ఆధారాల్లేవ్

**మొదటిపేజీ తరువాయి**

జితేంద్రసింగ్ తన 598 పేజీల తీర్పులో తీవ్రంగా తప్పుపట్టారు. విచారణలో చోటుచేసుకున్న అనేక లోపాలను ఆయన తన తీర్పులో ప్రత్యేకంగా ఎత్తిచూపారు. అయితే ఈ తీర్పుపై ఢిల్లీ హైకోర్టు లో అప్పీలు చేయాలని సీబీఐ నిర్ణయించింది.

**ఆధారాల్లేవ్..**

ఈ కేసులో 18వ నిందితుడిగా చూపిన అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ముడుపులు స్వీకరించారని చెప్పడానికి ప్రాసిక్యూ షన్ ఎలాంటి ఆధారాలు చూపలేకపోయిందని కోర్టు తెలిపింది. సహ నిందితులు, సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా కేజ్రీవాల్‌పై ఆరోపణలు మోపారని, అయితే ఆయన నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని నిరూపించడానికి అవసరమైన ఆధారాలు సమర్పించలేకపోయారని చెప్పింది. మోసం, వంచన ద్వారా అక్రమంగా లాభాన్ని పొందాలని అనుకున్నారని, క్విడ్‌ప్రోకోకు పాల్పడ్డారని నిరూపించడానికి ఎలాంటి ఆధారా లు చూపకుండా, కేవలం విధాన నిర్ణయాలకు అనుమతి ఇచ్చారన్న కారణంతో అభియోగం మోపలేరని స్పష్టం చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు న్యాయమూర్తి నిరాకరించారు.




**పీఎంఎల్ఏ అమలు తీరుపై ఆందోళన**

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) అమలు జరుగుతున్న తీరుపై రౌస్ అవెన్యూ కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. హడావిడిగా దర్యాప్తు చేయడం, అరెస్టులకు పూనుకోవడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని తెలిపింది. నేరాన్ని ప్రాథమికంగా నిరూపించక ముందే పీఎంఎల్ఏ కింద అరెస్టులు చేసి, సుదీర్ఘకాలం జైలులో ఉంచడం తగదని న్యాయస్థానం చురకలు అంటించింది. ప్రాథమికంగా నేరం ఏదీ లేకుంటే మనీ లాండరింగ్ కేసు నిలవదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చిందంటూ న్యాయం అనేది కేవలం ఊహాగానాల ఆధారంగా నిర్ణయం తీసు కోరాదనీ, సాక్ష్యాలు అవసరమవుతాయని తెలిపింది.

**ఆయనపై విచారణ జరపండి**

విచారణ తీరుతెన్నులపై రౌస్ అవెన్యూ కోర్టు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ విచారణాధికారిపై శాఖాపరమైన దర్యాప్తు జరపాలని ఆదేశించింది. నిందితులపై సరైన ఆధారాలు లేకుండా కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు విచారణ మొత్తం లోపభూయిష్టంగానే జరిగిందని వేలెత్తి చూపింది. కుట్ర జరిగిందని చెప్పడానికి సీబీఐ ఎలాంటి ఆధారాలు చూపలేకపోయిందని, కేవలం ఉహాగానాల పైనే అభియోగాలు మోపిందని మండి పడింది. ఎక్సైజ్ విధానంపై ముగ్గురు న్యాయ నిపుణులు వెలిబుచ్చిన అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ దానిపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. తీర్పును స్వాగతించిన ఆమ్‌ఆద్మీ పార్టీఅది ప్రాసిక్యూషన్ వాదనకు ఎదురు దెబ్బ అని అభివర్ణించింది. ప్రాసిక్యూషన్ వాదనలను కోర్టు సమర్థవంతంగా తిప్పికొట్టిందని తెలిపింది.

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

**కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన**
**హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు**
**అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన**
**మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు**

హైదారాబాద్,,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి



డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు.
టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.
హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి
తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

## ఏపీ సీఎస్‌గా సాయిప్రసాద్.. నేడు బాధ్యతలు

**మొదటిపేజీ తరువాయి**

ఉత్తర్వులు జారీ చేసింది.ఉదయం సచివాలయంలో కొత్త సీఎస్‌గా సాయిప్రసాద్ బాధ్యతలను స్వీకరిస్తారు. 1991 బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జి. సాయిప్రసాద్ 'ఎంటెక్' చదివారు. సివిల్ సర్వీసులోకి ప్రవేశించి 1992లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. 1993–95 మధ్య పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా గిరిజన ప్రాంతాల్లో సేవలందించారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా... 1997–98 మధ్య కాలంలో కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకు కర్నూలు జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు.సాయి ప్రసాద్ విద్యుత్ రంగం, గృహనిర్మాణ రంగాల్లో కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ ఎండీ, ఈపీడీసీఎల్ సీఎండీ, ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ, ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా సేవలందించారు. 2011 నుంచి 2014 వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖలో సంయుక్త కార్యదర్శిగా కూడా పనిచేశారు. సాయిప్రసాద్ 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో కార్యదర్శిగా, ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీగా, ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2024 నుంచి జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఇప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించబోతున్నారు.

## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి..

**మొదటిపేజీ తరువాయి**

కేంద్రం నుంచి అధికారిక ముద్ర పడడమే తరువాయి, ఆమె అమరావతిలో బాధ్యతలు చేపట్టనున్నారు.సాధారణంగా ఒక ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ చేసిన తర్వాత కొత్తవారి నియామకం జరిగేది. కానీ, ఈసారి సుప్రీంకోర్టు కొలీజియం తన పనితీరులో కీలక మార్పు తెచ్చింది. ప్రస్తుత సీజేలు రిటైర్ కావడానికి రెండు నెలల ముందే వారి వారసుల పేర్లను కేంద్రానికి పంపిస్తోంది. న్యాయపాలనలో ఎక్కడా విరామం లేకుండా చూడటం, పరిపాలనాపరమైన జాప్యాన్ని నివారించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన కారణం.మరోవైపు, మద్రాస్ హైకోర్టు సీజేగా జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారిని కొలీజియం సిఫారసు చేసింది. జస్టిస్ ధర్మాధికారి ప్రస్తుతం మధ్యప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,):**తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.

విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యలపై త్రిష తీవ్రంగా స్పందించడం.. ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో.. విజయ్ - త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తుపై
ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవరపరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..
# నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో కేన్సర్ నివారణ దిశగా మరో ముందడుగు

హైదరాబాద్,,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
సర్వైకల్ కేన్సర్ నివారణె లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టనున్నారు. కింగ్ కోఠి డిస్టిక్ట్ హాస్పిటల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.

# ఇది మట్టి దొంగ మర్రి జనార్దన్ రెడ్డి కుట్ర..




**కుమ్మెరలో చిన్నారిని చంపడం అవాస్తవం..**

**ఓటమి జీర్ణించుకోలేక బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామా..**

**గ్రామ ప్రజలంతా కాంగ్రెస్ వైపే..**

**చిన్నారి మరణాన్ని అడ్డంపెట్టి రాజకీయాలు..**

**బీఆర్ఎస్ కు సంబంధించిన చీడ పురుగుల పన్నాగం**

**మీడియా వాస్తవాలు ప్రచారం చేయాలనీ విజ్ఞప్తి**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం..**

**ఎంపీ మల్లురవి తో కలిసి కుమ్మెర గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మట్టి దొంగ మర్రి జనార్దన్ రెడ్డి రాజకీయంగా పూర్తిగా దిగజారారు. చివరికి కాంగ్రెస్ ను అప్రతిష్ట పాలు చేసేందుకు చిన్నారి సహజ మరణాన్ని కూడా రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేశారు. గ్రామస్తుల మధ్య నిలబడి మాట్లాడుతున్నాం.ఇక్కడ కాంగ్రెస్ నాయకుల తప్పులేదు.. ఇదంతా కేవలం ప్రతిపక్షాల కుట్ర.. అని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వం రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల గణేష్ అనే వ్యక్తికి సంబంధించిన చిన్నారి పాపను కాంగ్రెస్ సర్పంచ్, నాయకులు పోట్టన పెట్టుకున్నారని, కాలితో ఈడ్చి తన్నడం వల్లనే మరణించిందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఇతర నాయకులు శుక్రవారం కుమ్మెర గ్రామాన్ని పెద్ద ఎత్తున కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. పలుచోట్లకు వెళ్లి ఈ సంఘటన పై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గొడవ జరిగిన మాట వాస్తవమే కానీ..చిన్నారిని చంపారు అనేది అవాస్తవం అని గ్రామస్తులు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

### మరి ఇంత దిగజారుడా..
**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు పూనుకుంటే, వాళ్లకు భజన చేస్తూ కొంతమంది కుల సంఘాల నాయకులు రంగంలోకి దిగి అవాకులు చవాకులు పేలుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. గ్రామంలో ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనపై పోలీసులు వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఓ కుల సంఘపు నాయకుడు శాసిస్తున్నాడని, కేసు గురించి ఏమాత్రం అవగాహన లేకుండా ఇలా మాట్లాడడం, డి.ఎస్.పి,సీఐ, ఎస్ఐలను దూషించడం సరికాదని అన్నారు.చిన్నారి మరణం బాధాకరమైనప్పటికీ అది ఇతర కారణాలవల్ల వచ్చిన మరణమే తప్ప కాంగ్రెస్ నాయకులు ఎవరు ఆ పాపను తన్నలేదని పేర్కొన్నారు.ఈ ఆరోపణలు చేసిన గణేష్ గురించి కూడా ఇక్కడ రకరకాలుగా చెప్తున్నారని అన్నారు. అవాస్తవాలు ప్రచారం చేసి నాయకులను టార్గెట్ చేయడం, పవిత్రమైన మల్లన్న జాతరలో ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేయడం బాధించిందని అన్నారు.ప్రతి గ్రామంలో ఒక చీడపురుగు ఉన్నట్లే ఈ గ్రామంలో కూడా బీఆర్ఎస్ కు సంబంధించిన చీడ పురుగులు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఇక్కడ జరిగింది ఒకటి..ప్రచారం చేస్తుంది ఒకటి అని అన్నారు. ఇందులో వాస్తవాలు తెలుసుకోవాలని కాంగ్రెస్ నాయకులంతా ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు.ఓటమికి గురైన మట్టి దొంగ మర్రి జనార్దన్ రెడ్డి చేసిన కుట్రలోని ఇది భాగమని ఇక్కడికి వచ్చాక అర్థమైంది అన్నారు.ఆ తల్లి చిన్న పిల్లని తీసుకొచ్చేటప్పటికి ఇక్కడ గొడవ అయిపోయిందని, అంతా సర్దుబాటు జరిగిందని పేర్కొన్నారు. మీడియా మిత్రులు కూడా వాస్తవాలు తెలుసుకొని రాయాలని, ఎలాంటి నేరాలను, చెయ్యని తప్పులను సర్పంచ్ కు, గ్రామస్తులకు అంటగట్టడం సరికాదని హితువు పలికారు.ఇక్కడి గ్రామస్తులే వాస్తవాలు ఏమిటో చెప్తుంటే ఇస్తారాజంగా ప్రచారం చేయడం సరికాదని అన్నారు.





## గ్రామాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాం..

**వెలిజర్ల సర్పంచ్ బాబు నాయక్ -ముగిసిన సర్పంచ్ ల శిక్షణ తరగతుల కార్యక్రమం**

**శిక్షణ తరగతుల్లో పాల్గొన్న పలువురు మండల సర్పంచులు**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సర్పంచ్ లు గ్రామాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని వెలిజర్ల సర్పంచ్ బాబు నాయక్ స్పష్టం చేశారు.గత ఐదు రోజులుగా సర్పంచ్ ల శిక్షణ తరగతుల కార్యక్రమం జిల్లాలోని ముచింతల్ స్వర్ణ భారత్ ట్రస్టులో జరుగుతుంది. శుక్రవారం శిక్షణా తరగతులు ముగిసిన అనంతరం గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ అదే విధంగా మండల సర్పంచులు అందరు పాల్గొని శిక్షణ ధ్రువపత్రాలను అందుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన కల్పించాలని బాబు నాయక్ తెలిపారు. గ్రామ పరిపాలనలో సర్పంచుల పాత్ర తదితర అంశాలపై అనేక విషయాలను తెలుసుకోవడం జరిగిందని ఇది పలానా పరంగా నూతన సర్పంచులకు ఎంతో ఉపకరిస్తుందని బాబు నాయక్ సంతోషం వ్యక్తం చేశారు.

## లక్ష్మీదేవిపల్లి గ్రామంలో హనుమాన్ బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం





**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ప్రజావినికిడి,(కొందుర్గు):**
హనుమంతుడు భక్తి,బలం,ధైర్యం అలాగే నిస్వార్థ సేవకు ప్రతీక,ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగే సాహసం హనుమంతుడి ప్రత్యేకతని శత్రువుల మధ్యలోనూ నిర్భయంగా ప్రవేశించి తన కర్తవ్యాన్ని పూర్తి చేయడం ఆంజనేయ స్వామి గొప్పతనమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండలంలోని లక్ష్మీదేవి పల్లి(కొండోనుబావుల) గ్రామంలో నూతన గణపతి, అభయాంజనేయ, శివాలయ, రామాలయ,నవగ్రహ,ధ్వజస్తంభ, నాగదేవత,అలాగే నాభిశిల బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవము అంగరంగ వైభావంగా నిర్వహించారు. గ్రామస్తులు.విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు జడ్పిటిసి తనయుడు ఎగిర రామకృష్ణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవపూర్ రవీందర్ రెడ్డి,లక్ష్మీదేవి పల్లి సర్పంచ్దామోదర్, విశ్వనాధ్పూర్ సర్పంచ్ శ్రీలతరాములు, వెంకిర్యాలరా మాజీ సర్పంచ్ గోవింద్, చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్, నాయకులు, ప్రశాంత్, గోపాల్,రమేష్,నర్సిములు, ఊసయ్య, సత్యం,గూడెం చెన్నయ్య, భ్యగారి రవి,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

షాద్ నగర్ నియోజవర్గంలో ప్రజావినికిడి దినపత్రికలో
పనిచేయడానికి అర్ సి ఇన్చార్జిషాద్ నగర్ టౌన్ రిపోర్టర్
మండలల వారీగా రిపోర్టర్ లు కావలెను..

ఆసక్తి కలవారు ఈ నెంబర్ కు కాల్ చేయగలరు.
8978701613. 7013016545

## ఎక్సైజ్ శాఖలో బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలి

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్..**



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా ఎక్సైజ్ శాఖలో పెండింగ్లో ఉన్న కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులోని తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడుతూ, ఎక్సైజ్ శాఖలో మరుగున పడిన బదిలీల అంశంపై బీసీ పొలిటికల్ జేఏసీ పోరాటం కొనసాగిస్తుందని, అందులో భాగంగానే గతంలో ముఖ్యమంత్రి, మంత్రి,సిఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు బదిలీలకు నోచుకోవడం లేదని, కొంతమంది అధికారులకు ప్రమోషన్ ఇచ్చినప్పటికీ నేటికీ పోస్టింగ్ మాత్రం ఇవ్వలేదన్నారు. బదిలీల అంశాన్ని కొంతమంది అధికారుల తీరు వల్ల ఆపడం జరిగిందని, ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేసి బదిలీలు చేయడమే కాకుండా ప్రమోషన్ ఇచ్చినా అధికారులకు పోస్టింగ్స్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సిఎస్ మరో వారం రోజుల్లో బదిలీల ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు గోటూరి రవీందర్ గౌడ్,యశ్వంత్, రేనట్ల మల్లేష్, వినోద్ సాగర్, శ్రీధర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో

# ప్రైవేటు వ్యక్తుల హల్ చల్..


**కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో సంచలన ఆరోపణలు..**

**ప్రైవేట్ వ్యక్తులతో వసూలు చేస్తున్న సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్..**

**సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ అవినీతికి అంతం లేదా.?**

**ఉన్నత అధికారులకు చర్యలు తీసుకోరా.?**




To
The Commissioner
Municipal Corporation of Malkajgiri
Hyderabad.

Date: 26.02.2026

Respected Sir,

Office of the Commissioner, Malkajgiri Municipal Corporation. Date 26/02/26

Sub: Encouragement of Private persons in Official activities in Town Planning Wing, Kapra Circle – Suitable Action – Request – Regarding.

$$$$$

We are the victims submit the following for kind consideration.

In Town Planning Section, Kapra Circle the concerned Section Officer has not responding to the permissions, Occupancy Certificates, complaints and other activities and straight away engaged two private persons namely Sri Raghu, Laxman who are operating the Logins of Section Officers, Processing the permissions, Occupancy Certificates and managing complaint applications. They not only managing the office works, but they are very much active in Field works also. There is a big question whether any permission granted to these persons to look after the GHMC works, if not how they are handling such an important wing of Town Planning Wing and misusing their powers of Section Officer and involved in malpractices. As such needs through enquiry against the said persons and suitable action may kindly be initiated against these persons.

We therefore request sir to kindly look into the matter and initiate stringent action against the concerned.

We expect early action in the matter.

Yours faithfully,

**ప్రజావినికిడి, (కాప్రా):** మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ పరిధిలోని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి.ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారుల స్థానంలో ప్రైవేట్ వ్యక్తులు అధికారాలను వినియోగిస్తున్నారనే విషయం బయటకు రావడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.

స్థానికుల సమాచారం ప్రకారం,టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ ప్రజల దరఖాస్తులు, బిల్డింగ్ పర్మిషన్లు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు, ఫిర్యాదులు వంటి ముఖ్యమైన వాటిపైన స్పందించకుండా ఉంటున్నారని రఘు,లక్ష్మణ్ అనే ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులు సెక్షన్ ఆఫీసర్ లాగిన్ ఐడీ లను ఉపయోగిస్తూ కార్యాలయ పనులను నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఎవరి అనుమతితో అధికారుల లాగిన్ ఉపయోగిస్తున్నారు.?

ప్రభుత్వ విభాగానికి చెందిన అత్యంత గోప్యమైన లాగిన్ వివరాలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లాయి? వారికి అధికారిక అనుమతి ఉందా.? లేకుంటే ఎవరి మద్దతుతో ఈ వ్యవహారం కొనసాగుతోంది.? లాగిన్ ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లో ఉందంటే డిప్యూటీ కమిషనర్ ఏసిపి ఏం చేస్తున్నారు. అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తున్నాయి.
ప్రైవేటు వ్యక్తులు కేవలం కార్యాలయ పనులకే పరిమితం కాకుండా ఫీల్డ్ వర్క్‌లలో కూడా చురుకుగా పాల్గొంటున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలలో తుల్జా సింగ్ తరపున వెళ్లి వీళ్లే సెటిల్మెంట్లు చేసి అధికారికి ఇస్తున్నారని ఈ బినామీ వ్యవహారమంతా తుల్జాసింగ్ గతంలో పనిచేసిన సర్కిల్ లో కూడా జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి.ఇది అధికార దుర్వినియోగానికి, అవినీతి చర్యలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

### అధికారులు పారదర్శకత ఎక్కడ.?

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ వంటి కీలక విభాగంలో ప్రైవేట్ వ్యక్తులు అధికారులుగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అనుమతుల మంజూరు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు కఠిన నిబంధనల ప్రకారం, అధికారుల సమక్షంలోనే జరగాలి.కానీ ప్రైవేటు వ్యక్తుల చేతిలో జరుగుతున్నాయి చర్లపల్లి రహదారిపై నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని రెండుసార్లు సీజ్ చేసినా సెక్షన్ ఆఫీసర్స్ తుల్జా సింగ్ భారీగా లంచాలు తీసుకొని సెటిల్మెంట్ చేసి జిహెచ్ఎంసికే టోకర్ పెట్టారని మున్సిపల్ చట్టాలను చెత్త బుట్ట దాఖలు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఉన్నత అధికారుల బాధ్యతను పక్కన పెట్టి, అనధికారిక వ్యక్తులు కీలక నిర్ణయాలు తీసుకుంటే అవి చట్టపరంగా చెల్లుబాటు అవుతాయా.? భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలపై న్యాయపరమైన వివాదాలు తలెత్తే అవకాశముంది అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### వెంటనే విజిలెన్స్ విచారణ,చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.

కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అవినీతి అక్రమాలపై, ఆయన వ్యవహారంపై ఉన్నతాధికారులు విజిలెన్స్ విచారణకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ విభాగాలపై ప్రజల విశ్వాసం నిలబెట్టాలంటే ఇలాంటి ఘటనలపై పారదర్శక దర్యాప్తు అత్యవసరం అన్నారు.
కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న ఈ వ్యవహారం నిజమైతే,ఇది కేవలం ఒక శాఖ సమస్య కాకుండా, పరిపాలనా వ్యవస్థకు పెద్ద మచ్చ అవుతుంది. అందువల్ల జోనల్ కమిషనర్ రాధిక గుప్తా,మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి, ప్రజలకు నిజం తెలియజేయాలని కోరుతున్నారు.

# హడావుడి లిఫ్ట్.. పని చేయడంలో వేస్ట్..

**ఇది జీహెచ్ఎంసీ నూతన సర్కిల్ భవనంలో..**

**ప్రజావినికిడి, (ముషిరాబాద్):**
హైదరాబాద్‌లోని జహెచ్ఎంసీ పరిపాలనా విభాగాన్ని దోమల్‌గూడలోని నూతన సర్కిళ్లుగా 40 కవాడిగూడ, 41ముషిరాబాద్ లుగా గత నెల జనవరి 20న తేదీన రూ 10.50 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన భవనానికి బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల వియలక్ష్మీ, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి ప్రారంభించారు. పరిపాలనా కార్యాలయం నాలుగు మేడలు కట్టారు.అంతా బాగుంది.కానీ నాలుగు మేడలు ప్రజులు గాని అధికారులు గాని ఎక్కి దిగేసరికి తలపానం తోకకు వస్తుందని ఇక్కడకు నిత్యం వచ్చే ఫిర్యాదు దారులు పాపోతున్నారు. అందంచందం బాగా కట్టారు.కానీ ప్రారంభ సమయంలో అధికారుల వస్తారని



హడావుడిగా లిఫ్ట్ పనులు చేశారు. బాగానే ఉంది.అది కేవలం వారం రోజుల తరువాత లిఫ్ట్ పడకేసి నెల దగ్గర పడుతుంది. ఎవరికి చెప్పినా పట్టించుకునే నాధుడు లేడు. నిత్యం అధికారులు, ప్రజులు మేడలు ఎక్కలేక కాళ్లనొప్పులే ఎక్కవ అవుతున్నాయని లబోదిబో మంటున్నారు. అధికారులారా సత్వరమే చర్యలు చేపట్టి శాశ్వత లిఫ్ట్ పనులను చేపట్టాలని, మోకాళ్ల నొప్పులు తగ్గించాలని నిత్యం వచ్చే ఫిర్యాదు దారులు కోరుతున్నారు.



# డీసీసీబీ బ్యాంకు మేనేజర్ పై కేసు నమోదు చేయండి

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
భద్రాద్రి కొత్తగూడెం, టేకులపల్లి మండలం,కొత్త తండా గ్రామానికి చెందిన బానోతు సౌందర్య ఆత్మహత్య కారకుడు అయిన డీసీసీబీ బ్యాంకు మేనేజర్ వెంకట రామకృష్ణ పై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నంగారా భేరి లంబాడ హక్కుల పోరాట సమితి,సేవాలాల్ బంజారా సంఘం డిమాండ్ చేసింది. లేనిపక్షంలో టేకులపల్లి పోలీస్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేబడతామని హెచ్చరించారు.ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులతో కలసి నంగారా భేరి లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు గణేష్ నాయక్,సేవాలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ లు మాట్లాడారు. ముద్ర లోన్ కోసం సౌందర్య అనే మహిళ డీసీసీబీ బ్యాంకు మేనేజర్ వెంకట రామకృష్ణను సంప్రదించింది. దాన్ని ఆసరా చేసుకొని సౌందర్యపై వెంకట రామకృష్ణ శారీరంగా లోబర్చుకుని మానసికంగా వేధించాడు.రెండు ఏళ్లు గడిచినా ఆమెకు ముద్రలోన్ ఇవ్వలేదు.పెళ్లి చేసుకుంటేనే లోన్ మంజూరు చేస్తానని వెంకట రామకృష్ణ సౌందర్యకు



చెప్పడంతో సౌందర్య నాకు పెళ్లి అయి భర్త, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారని చెప్పగా నేను మీ భర్తతో మాట్లాడుతా అంటూ వేధింపులకు గురి చేశాడని చెప్పారు. సౌందర్య మానసికంగా కుమిలి గత ఏడాది నవంబర్లో ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.నా భార్య చావుకు కారణం డీసీసీబీ బ్యాంకు మేనేజర్ వెంకట రామకృష్ణ అని మహేష్ నాయక్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని వాపోయారు. ఎస్ఐ రాజేందర్, సీఐ బత్తుల సత్యనారాయణ, డీఎస్పీ చంద్రబాను నాయక్ లు అవమానకర రీతిలో ప్రవర్తించి కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడున్నర నెలలు గడుస్తున్నా ఇప్పటికీ న్యాయం జరుగలేదని అన్నారు. కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించిన ఎస్ఐ,సీఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులకు ప్రజా ప్రతినిధులకు వెంకట రామకృష్ణ డబ్బులు వెదజల్లి కేసు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.వెంకట రామకృష్ణ పై అట్రాసిటీ కేసు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున డీజీపీ, ఎస్పీ కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రు భాయి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచుల శిక్షణ కేంద్రంలో పాల్గొని తన అనుభవాలను పంచుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనది అన్ని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ముచ్చింతల్ స్వర్ణ భారతిట్రస్ట్ లో షాద్ నగర్ నియోజకవర్గం లోని సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులతో తన అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక వనరుల సమర్థ వినియోగం,పారిశుద్ధ్యం అలాగే మౌలిక వసతుల ఏర్పాటులో ముందుండి ప్రజలను మెప్పించి మరింత ఉన్నత పదవులకు చేరుకోవాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## గౌరెల్లి గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యం

**ప్రజావినికిడి,(నాగోల్):**
మల్కాజిగిరి మండలం గౌరెల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు గత ఐదు రోజులుగా అదృశ్యమయ్యాడు.పోలీసుల వివరాల ప్రకారం, గౌరెల్లి గ్రామం, హౌస్ నెం.2-34 నివాసి చిట్టెంపల్లి యాదయ్య (60), వ్యవసాయదారుడు,తన కుమారుడు చిట్టెంపల్లి ప్రసాద్ (24),వృత్తి డ్రైవర్, 21-02-2026 తేదీన రాత్రి సుమారు 8.00 గంటలకు కార్ డ్రైవింగ్ పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు అతని మొబైల్ నంబర్ 6304752576 కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్విచ్ ఆఫ్‌గా ఉన్నట్లు తెలిసింది. బంధువులు, స్నేహితులు అలాగే పరిసర ప్రాంతాలలో వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు.



**గల్లంతైన వ్యక్తి వివరాలు:**ఎత్తు-5 అడుగులు వర్ణం గోధుమవర్ణం ముఖం-గుండ్రంగా ఉంటుంది భాషతెలుగు చివరిసారిగా ధరించిన దుస్తులు..తెలుపు ప్యాంటు,తెలుపు స్వెటర్,గోధుమ రంగు చొక్కా ఈ మేరకు 26-02-2026 తేదీన సాయంత్రం 4.00 గంటలకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ యువకుడి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించగలరు:
8712662751, 8712662723

## డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన:మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** శుక్రవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ హరిహర పురం కాలనీ సామానగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ప్రతి కాలనీ సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయ90డం జరిగింది.
ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, సీనియర్ నాయకులు రవిశంకర్, మహేందర్ రెడ్డి, "హరిహరపురం" కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, ఎస్ కే డి నగర్ కాలనీ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సామానగర్ కాలనీ అధ్యక్షులు జానయ్య గౌడ్, ఎస్ కే డి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు,ట్రెజరర్ కృష్ణారావు, సామనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సతీష్ చారి,కాలనీ సభ్యులు రమేష్ బాబు,ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉన్నారు



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గ్లూకోజ్ లాలిపాప్ ను విడుదల చేసిన 'గ్లూకోవిటా'

**ప్రజా వినికిడి, (హైదరాబాద్):** విప్రో కన్స్యూమర్ కేర్ లైటింగ్ ప్రముఖ గ్లూకోజ్ బ్రాండ్ 'గ్లూకోవిటా', భారతదేశపు మొట్టమొదటి ఏకైక గ్లూకోజ్ లాలిపాప్ ను రూ.5 ధరకే విడుదల చేస్తున్నట్లు నేడు ప్రకటించింది. పిల్లలకు తక్షణ శక్తిని అందించేలా రూపొందించబడిన ఈ తియ్యని మిఠాయి 'గ్లూకోవిటా లాలిపాప్'. గ్లూకోజ్ విటమిన్ 'సి' లతో నిండిన ఇది, నిరంతరం పాఠశాల, ఆటపాటలు, రోజూవారి పనులతో బిజీగా ఉండే పిల్లల శక్తిని తిరిగి నింపడానికి ఒక "ఎనర్జీ పవర్ బ్యాంక్ (శక్తిని నిలువ చేసే పరికరం)"లాగా పని చేస్తుందనీ విప్రో కన్స్యూమర్ కేర్, లైటింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్, ఎస్. ప్రసన్న రాయ్ తెలిపారు. ఈ కొత్త ఉత్పాదనకు మద్దతుగా ఒక టెలివిజన్ ప్రచార చిత్రం విడుదల చేశామన్నారు. ఇందులో "రాబిన్" అనే చురుకైన తెలివిగల బాలుడు ఒక పుట్టినరోజు వేడుకలో ఎదురైన క్లిష్ట పరిస్థితిని తన తెలివితేటలతో ఈ లాలిపాప్ అందించిన శక్తితో ఎలా అధిగమించాడో చూపించామని తెలిపారు.




నేటి తరం పిల్లల్లో ఉండే శక్తిని, జిజ్ఞాసను ఈ ప్రకటన ప్రతిబింబిస్తూ, రుచి వినోదంతో కూడిన ఈ లాలిపాప్ వారి సాహసాలకు శక్తినిచ్చే వనరుగా ఎలా మారుతుందో వివరిస్తుందన్నారు.

ప్రజా వినికిడి, (హైదరాబాద్): విప్రో కన్స్యూమర్ కేర్ లైటింగ్ ప్రముఖ గ్లూకోజ్ బ్రాండ్ 'గ్లూకోవిటా', భారతదేశపు మొట్టమొదటి ఏకైక గ్లూకోజ్ లాలిపాప్ ను రూ.5 ధరకే విడుదల చేస్తున్నట్లు నేడు ప్రకటించింది. పిల్లలకు తక్షణ శక్తిని అందించేలా రూపొందించబడిన ఈ తియ్యని మిఠాయి 'గ్లూకోవిటా లాలిపాప్' గ్లూకోజ్ విటమిన్ 'సి' లతో నిండిన ఇది, నిరంతరం పాఠశాల, ఆటపాటలు, రోజూవారి పనులతో బిజీగా ఉండే పిల్లల శక్తిని తిరిగి నింపడానికి ఒక "ఎనర్జీ పవర్ బ్యాంక్ (శక్తిని నిలువ చేసే పరికరం)"లాగా పని చేస్తుందనీ విప్రో కన్స్యూమర్ కేర్,లైటింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్,ఎస్. ప్రసన్న రాయ్ తెలిపారు. ఈ కొత్త ఉత్పాదనకు మద్దతుగా ఒక టెలివిజన్ ప్రచార చిత్రం విడుదల చేశామన్నారు. ఇందులో "రాబిన్" అనే చురుకైన తెలివిగల బాలుడు ఒక పుట్టినరోజు వేడుకలో ఎదురైన క్లిష్ట పరిస్థితిని తన తెలివితేటలతో ఈ లాలిపాప్ అందించిన శక్తితో ఎలా అధిగమించాడో చూపించామని తెలిపారు. నేటి తరం పిల్లల్లో ఉండే శక్తిని,జిజ్ఞాసను ఈ ప్రకటన ప్రతిబింబిస్తూ, రుచి వినోదంతో కూడిన ఈ లాలిపాప్ వారి సాహసాలకు శక్తినిచ్చే వనరుగా ఎలా మారుతుందో వివరిస్తుందన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన సీనియర్ సిటిజన్స్ సేవాసమితి సభ్యులు

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** చైతన్యపురి డివిజన్ పరిధిలోని ద్వారకాపురం సీనియర్ సిటిజన్స్ సేవాసమితి సభ్యులు శుక్రవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దానిలో భాగంగా ముఖ్యంగా ఇట్టి సీనియర్ సిటిజన్ భవనం రోడ్డు ప్రక్కన ఉండడం వల్ల ప్రతిరోజూ వాహనాల పొగ కాలుష్యం,సౌండ్స్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని అన్నారు. అలాగే కాలనీలలో నూతన సీ.సీ.కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు, సీనియర్ సిటిజెన్స్ కు గవర్నమెంట్ నుంచి పథకాలు అందరికి అందేలా చూడమని కోరడం జరిగింది. అనంతరం సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, రెండు,మూడు రోజుల్లో మీ యొక్క సీనియర్ సిటిజన్ కార్యాలయం వద్దకు వచ్చి తగు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమం,భద్రత అదేవిదంగా ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు వివిధ సేవలను,పథకాలను అందిస్తున్నాయి అని అన్నారు. 60 ఏళ్లు పైబడిన వారికి ఆరోగ్య పరీక్షలు,పెన్షన్లు,రైల్వే/బస్సు రాయితీలు మరియు 65+ వయస్సు వారికి ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ద్వారాకపురం సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కె.ఏ.ప్రసాద్,ఉపాదక్షులు రాఘవరెడ్డి,శ్రావణ్,సుబ్బారావు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 93 వేల మంది చేనేత కార్మికులకు పెన్షన్

## నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం

## అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి సవిత

అమరావతి,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**



వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడ్డారని మంత్రి సవిత తెలిపారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలతో పాటు అండగా నిలుస్తున్నామని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమంపై అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సవిత సమాధానమిచ్చారు. వైసీపీ హయాంలో చేనేత సంక్షేమ పథకాలు రద్దు చేశారని.. థ్రిఫ్ట్ నిధులను నిలిపివేశారని ఆరోపించారు. ప్రస్తుతం 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులందరికీ నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. 93 వేల మంది చేనేత కార్మికులు ఈ పెన్షన్ పొందుతున్నారని మంత్రి వివరించారు. ఏప్రిల్ నుంచి పవర్ లూం, హ్యాండ్ లూంలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వడ్డీ భారం తగ్గించేందుకు పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నామన్నారు. ముడి సరుకు సరఫరాపై 15 శాతం రాయితీ ఇస్తున్నామని, ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చేనేతలకు 10 అవార్డులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో కేంద్రం నుంచి ఆప్కో పేరిట రూ.120 కోట్లు తెచ్చి దారి మళ్లించారని, దీనివల్ల చేనేత కార్మికులు ఇబ్బంది పడ్డారని మంత్రి సవిత సభలో తెలియజేశారు.

# పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి...

## రెండు వాహనాలు ధ్వంసం!

అమరావతి**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యాలయంలోకి ఓ అజ్ఞాత వ్యక్తి ప్రవేశించి వీరంగం సృష్టించాడు. పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని రెండు వాహనాలపై దాడి చేసి ధ్వంసం చేయడంతో కార్యాలయ ఆవరణలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం విజయవాడ నుంచి ఆటోలో వచ్చిన సదరు వ్యక్తి నేరుగా కార్యాలయం లోపలికి ప్రవేశించాడు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ఓ) గదిలోకి వెళ్లి సుమారు పావుగంట సేపు అక్కడే గడిపాడు. భద్రతా సిబ్బంది అతడిని ప్రశ్నించడంతో వాగ్వాదానికి దిగి, వారిని తోసివేశాడు. అనంతరం అక్కడే ఉన్న ఒక కర్రను తీసుకుని కాన్వాయ్‌లోని వాహనాల అద్దాలను పగులగొట్టాడు. వెంటనే అప్రమత్తమైన జనసేన సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని మంగళగిరి పోలీసులకు సమాచారం అందించారు.
నిందితుడిని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన నీలాద్రిగా పోలీసులు గుర్తించారు. ప్రజావాణి కార్యక్రమంలో తన సమస్యపై వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం. అయితే, విచారణ సమయంలో అతడు పొంతనలేని సమాధానాలు ఇస్తుండటంతో, అతడికి మతిస్థిమితం సరిగా లేదేమోనని పోలీసులు అనుమానిస్తున్నారు.
ఘటన తెలిసిన వెంటనే గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితుడిని స్వయంగా విచారించారు. కేవలం మానసిక స్థితి కారణంగానే దాడి చేశాడా? లేక దీని వెనుక ఏదైనా రాజకీయ కుట్ర దాగి ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే కార్యాలయం వద్ద డ్రోన్ సంచారం కలకలం రేపిన నేపథ్యంలో, తాజా ఘటనతో జనసేన శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,:** వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

# వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'..

**30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు: మంత్రి లోకేశ్**

**గత ప్రభుత్వంలో వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారని మంత్రి ఆరోపణ**

**రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో మ్యాన్‌పవర్ ఆడిట్‌కు ప్రభుత్వం ఆదేశం**

**30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అక్రమ నియామకాలపై చర్యలు తీసుకుంటామని వెల్లడి**

**ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోందన్న లోకేశ్**

**ఏయూను తిరిగి టాప్-10 ర్యాంకుల్లోకి తీసుకురావడమే లక్ష్యమని స్పష్టీకరణ**

అమరావతి,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని (ఏయూ) పూర్తిగా పార్టీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో జరిగిన అక్రమ నియామకాలపై ప్రత్యేకంగా 'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.



ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్.. ఏయూలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కాంట్రాక్ట్, రోజువారీ వేతన సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ.. గత ప్రభుత్వంలో వర్సిటీల్లో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా నియమించుకున్నారని, ఈ అక్రమాలపైనే మ్యాన్‌పవర్ ఆడిట్ చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆడిట్ పూర్తయ్యాక, ఆర్థిక శాఖతో చర్చించి ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.
అదేవిధంగా, ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని, మరో 45 రోజుల్లో ఆ నివేదిక ప్రభుత్వానికి అందుతుందని మంత్రి వెల్లడించారు. ఆ రిపోర్టు ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఏయూ కీర్తి ప్రతిష్ఠలు మసకబారాయని లోకేశ్ విమర్శించారు. 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 29వ స్థానంలో ఉన్న ఏయూ, 2023 నాటికి 76వ ర్యాంకుకు పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 41వ ర్యాంకుకు మెరుగుపడిందని, త్వరలోనే వర్సిటీని టాప్-10లోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.
ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సభ్యులు కోరగా, దానిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రేపటి విశాఖ పర్యటనలో వీసీతో సమావేశమై శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షిస్తానని, సభ్యుల సలహాలు కూడా తీసుకుని వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

# అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

**బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా**

**మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్**

ఇస్లామాబాద్,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**

పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷-గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు




చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బఖ్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకారదాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో రెండువైపులా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇక రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ముందుకొచ్చింది. పాకిస్థాన్ దాడులతో అఫ్గాన్ ప్రజలు వణికిపోయారు. 'భూకంపం వచ్చిందేమోనని మేమంతా అనుకున్నాం. ఎందుకంటే కొన్నిరోజుల క్రితం కాబుల్‌లో భూకంపం వచ్చింది. తర్వాత అవి దాడులని అర్థమైంది' అని కాబుల్ నివాసి ఒకరు వెల్లడించారు.

# ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం

హైదరాబాద్,,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**

న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న ఢిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు.



కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ్ం÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

# చీఫ్ ....లిక్కర్ పాలసీ కేసు



**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్దతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజీవ్రాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజీవ్రాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు.
ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

# కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

**మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా**

**నేను నిర్దోషినని కోర్టు నిరూపించంది**

**నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు**

**కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్**




న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యాదారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజీవ్రాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

**కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు**

**ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు**

**కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత**

**మైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి**




**న్యూఢిల్లీఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది.
దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

## అహోబిలంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి**

**నంద్యాలఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**
ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ ఆహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అలంకృతుడైన స్వామి పల్లకిలో కొలువుదీరి ఆలయ తిరు వీధుల్లో ఊరేగుతూ అహోబిలం మఠానికి చేరుకున్నారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ తొలి పూజ చేశారు. అనంతరం చత్రవట నరసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రాలతో పూజ చేశారు. భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంతకు స్వామి చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామి వేణుగోపాలస్వామి అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఏవో రామానుజన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల**

హైదరాబాద్,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

## పోలవరం ఎడమ కాలువకు గతంలో పైసా వెచ్చించలేదు

**కూటమి అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు**

**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**

అమరావతి,**ఫిబ్రవరి 27 ప్రజావినికిడి,**ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. ఈ ఏడాదిలోనే ఎడమ కాలువ పనులను పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌పై అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీరు సరఫరా చేయడమే లక్ష్యమని వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు అందించాలనే ఆలోచనతో ప్రాజెక్ట్ ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు.
ప్రస్తుత బ్జడెట్‌లో పేజ్-1, పేజ్-2 పనుల కోసం రూ.600 కోట్లు కేటాయించామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని మిగతా ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించామని తెలిపారు. రమణయ్యపేట ఛానల్ ఆక్రమణలపై ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. రమణయ్యపేట కాలువ ఆక్రమణలు కాకినాడ రూరల్ మండలం గుండా వెళ్తున్నట్టు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు ఉమ్మడి సర్వే నిర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు 84 ఆక్రమణలు జరిగాయని గుర్తించినట్లు చెప్పారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుని ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొన్ని చోట్ల ఇరిగేషన్ భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చాలని కోరుతున్నారన్నారు.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

ఆస్ట్రేలియా మహిళల జట్టు భారత్‌పై వరుసగా రెండో విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో ఓవల్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల టార్గెట్‌ను ఆస్ట్రేలియా 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జార్జియా వోల్ (101 పరుగులు) సెంచరీతో అదరగొట్టగా, ఫోబి లిచీఫీల్డ్ (80 పరుగులు) రాణించింది. భారత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ చెరో 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లోల 9 వికెట్లకు 251 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (51 పరుగులు), ఓపెనర్ ప్రతికా రావల్ (52 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. స్మృతి మంధాన (31 పరుగులు), కాశ్వీ గౌతమ్ (25 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్‌నర్, అనబెల్, అలన కింగ్ తలో 2, నికోల కేరీ, మేగన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో ముదు వన్డేల సిరీస్‌ను ఆసీస్ ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో దక్కించుకుంది. మంగళవారం జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఓడింది. ఇక ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో మ్యాచ్ మార్చి 01న ఓవల్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత మార్చి 06న ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.






## రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్
# అనారోగ్యంతో మృతి

టీమ్ ఇండియా క్రికెటర్ రింకు సింగ్ కుటుంబంలో విషాదం నెలకొంది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందారు. స్టేజ్-4 కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ, శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో మరణించారు. తండ్రి అనారోగ్యం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన చికిత్స పోందుతున్న నోయిడాలోని ఆస్పత్రికి రింకూ వెళ్లారు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి జరిగిన జింబాబ్వే మ్యాచ్‌కు రింకూ దూరమయ్యారు.ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రింకు ఆడలేదు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కారణంగా జట్టు నుంచి బయటికి వెళ్లిన రింకు, తండ్రి మరణంతో మళ్లీ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అతడి స్థానంలో సంజు శాంసన్‌ను తీసుకున్నారు. దీంతో అతడు జింబాంబ్వేతో ఆడాల్సిన మ్యాచ్‌లో స్థానం కోల్పోయాడు. అభిషేక్ శర్మతో కలిసి సంజు శాంసన్ను ఆ మ్యాచ్‌లో ఓపెనింగ్ చేశాడు.రింకు తండ్రి తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి చాలా కృషి చేశారు. గ్యాస్ డెలివరీ మ్యాన్‌గా పనిచేస్తూ కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూర్చేవారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెటర్‌పై ఉన్న ఆసక్తి గమనించి అతడి కలలు నెరవేర్చేందుకు మద్దతుగా నిలిచాడు. మరోవైపు రింకూ సింగ్ తండ్రి మరణంపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని తెలిపారు.

# అభిషేక్‌పై యువరాజ్ సింగ్ ప్రశంసలు




టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్‌లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్‌పై మేనేజ్‌మెంట్‌కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్, తన మెంటార్ యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్‌పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. 'అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో' అని ఇన్‌స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. అలాగే ఈ మ్యాచ్‌లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్‌పై కూడా యూవీ ప్రశంసలు కురిపించాడు. 'అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్‌ను అద్భుతంగా ముంగించావు' అని హార్దిక్‌ను ప్రశంసించగా, 'స్పీడ్‌స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు' అని యువీ పోస్టు చేశాడు. ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్‌పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. 'అభిషేక్‌కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్ లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే' అని వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో దీనిపై మాట్లాడాడు. 'అభిషేక్‌పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్ తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.




# శ్రీలంక జట్టులో భారీ మార్పులు..

టీ20 వరల్డ్ కప్ 2026లో దారుణ ప్రదర్శన తర్వాత శ్రీలంక క్రికెట్ జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సహ-ఆతిథ్య దేశం అయిన శ్రీలంక జట్టు టోర్నమెంట్ సూపర్-8 దశ నుండే నిష్క్రమించడం జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. పొట్టి ప్రపంచ కప్‌లో లంక ప్రదర్శన ప్రభావం జట్టు కెప్టెన్, సెలక్షన్ కమిటీపై పడే అవకాశం ఉంది. కెప్టెన్ దాసున్ షనకను తొలగిస్తారని మాజీ క్రికెటర్లు అంచనా వేశారు.గ్రూప్ స్టేజ్‌లో వరుసగా 3 మ్యాచ్‌లు గెలిచి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చిన శ్రీలంక జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే లంక జట్టు సూపర్-8కు చేరుకోగానే, దాని ప్రదర్శన దారుణంగా తయారైంది. సూపర్ 8 పోరులో తొలి మ్యాచులో ఇంగ్లాండ్‌తో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత న్యూజిలాండ్ సైతం లంకేయుల్ని తేలికగా ఓడించింది. ఈ రెండు వరుస ఓటములతో శ్రీలంక జట్టు దాదాపు సెమీఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే. 2014లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన శ్రీలంక జట్టు, గత కొన్ని సంవత్సరాలుగా మేజర్ టోర్నమెంట్లలో టాప్-4 కి కూడా చేరుకోలేకపోతోంది. స్వదేశంలో ఆడటం కలిసొచ్చే అంశమైనా తీవ్రంగా నిరాశపరుస్తూ లంక జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. మరోసారి ప్రపంచ కప్ నెరవేరకుండానే, కనీసం తుది పోరుకు సైతం చేరకుండానే ఇంటి బాట పట్టింది. దాంతో లంక క్రికెట్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది.

## పాకిస్థాన్ మాజీ పేసర్
# మహమ్మద్ అమీర్‌కు అశ్విన్ కౌంటర్



టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతనిది అసూయపడే బ్యాట్ స్వింగ్ అని కొనియాడాడు. అభిషేక్ శర్మ గాలిగాడంటూ పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ చేసిన వ్యాఖ్యలకు అశ్విన్ తనదైన శైలిలో కౌంటరిచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగులతో గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.ఈ మ్యాచ్ అనంతరం తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. అభిషేక్ శర్మను కొనియాడుతూ... మహమ్మద్ అమీర్‌కు కౌంటరిచ్చాడు. 'అభిషేక్ శర్మను 'స్లాగర్'(బంతిని విచక్షణారహితంగా బాదే వ్యక్తి) అని పిలుస్తూ మహమ్మద్ అమీర్ చేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా.. మీరు అభిషేక్ ఆట గురించి ఏదైనా చెప్పండి. కానీ అతను మాత్రం స్లాగర్ కాదు. ప్రస్తుత క్రికెట్‌లో ఎవరైనా అసూయపడేంత గొప్ప బ్యాట్ స్వింగ్ అతని సొంతం. యువరాజ్ సింగ్ అతని మెంటార్ అని మనందరికీ తెలుసు.అభిషేక్ బ్యాట్ స్వింగ్ యువరాజ్ కంటే మెరుగ్గా ఉంటుంది.




# అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త చరిత్ర

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు.

# గంభీర్-సూర్య వేసిన మాస్టర్ ప్లాన్ అదుర్స్

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు తన పవర్ ఏంటో చూపించాడు. సూపర్ 8 దశలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ సిక్సర్ల సునామీ సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వరుసగా మూడు సార్లు డకౌట్ (0) అయి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న అభిషేక్, సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చి అందరి నోళ్లు మూయించాడు. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కేవలం 30 బంతుల్లోనే 55 పరుగులు బాదాడు. ఇందులో 4 ఫోర్లు, 4 కళ్లు చెదిరే సిక్సర్లు ఉన్నాయి. టీ20 వరల్డ్ కప్‌లో అతనికి ఇది మొదటి హాఫ్ సెంచరీ కావడం విశేషం. అభిషేక్ శర్మ ఇలా ఒక్కసారిగా గాడిలో పడటం వెనుక టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వేసిన ఒక తెలివైన మాస్టర్ ప్లాన్ ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు అభిషేక్ ఫామ్ చాలా దారుణంగా ఉండేది. లెఫ్ట్ హ్యాండర్ కావడంతో ప్రత్యర్థి జట్లు ఆఫ్ స్పిన్నర్లను రంగంలోకి




దింపి అతడిని కట్టడి చేసేవి. అయితే ఈసారి గంభీర్-సూర్య ద్వయం ఒక వ్యూహాన్ని మార్చారు. ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టి, సంజూ శామ్సన్‌ను జట్టులోకి తీసుకోవడమే కాకుండా నేరుగా ఓపెనింగ్‌కు పంపారు. దీనివల్ల లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కుదిరి జింబాబ్వే కెప్టెన్ లెక్కలు తలకిందులయ్యాయి. సాధారణంగా ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లు ఓపెనింగ్ చేస్తే ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లతో బౌలింగ్ మొదలుపెడతారు. కానీ ఈసారి రైట్ హ్యాండర్ అయిన సంజూ శామ్సన్ క్రీజులోకి రావడంతో జింబాబ్వే ఆ సాహసం చేయలేకపోయింది. సంజూ స్పిన్‌ను అద్భుతంగా ఆడతాడు కాబట్టి, వారు పేసర్లను దించక తప్పలేదు. పేస్ బౌలింగ్‌ను చీల్చి చెండాడటంలో అభిషేక్ సిద్ధహస్తుడు. సరిగ్గా ఇదే జరిగింది. సంజూ శామ్సన్ 15 బంతుల్లోనే 24 పరుగులు చేసి మంచి పునాది వేయగా, అభిషేక్ తన దూకుడుతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరి మధ్య కుదిరిన 48 పరుగుల భాగస్వామ్యం ఈ టోర్నీలో భారత్‌కు అత్యుత్తమ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. పవర్ ప్లే ముగిసేసరికి భారత్ ఏకంగా 80 పరుగులు చేసింది. ఈ అదిరిపోయే ఆరంభం వల్లే టీమిండియా 256 పరుగుల భారీ స్కోరును సాధించగలిగింది. అభిషేక్ శర్మ తిరిగి ఫామ్‌లోకి రావడం, సంజూ శామ్సన్ మెరుపులు మెరిపించడం చూస్తుంటే గంభీర్ వ్యూహం నూటికి నూరు శాతం ఫలించిందని అర్థమవుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

# నిఖిల్ కూడా వారి దారిలోనే!



టాలీవుడ్‌లో ఓటీటీ విప్లవం రోజురోజుకీ మరింత వేగం అందుకుంటోంది. థియేటర్లతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కూడా స్టార్ హీరోలకు సమాన వేదికలుగా మారుతున్నాయి. ఈ క్రమంలో టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కూడా త్వరలో ఓటీటీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. ఇప్పటికే పీరియడ్ యాక్షన్ డ్రామా స్వయంభుతో పాటు పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నిఖిల్, ఇప్పుడు డిజిటల్ వరల్డ్‌లో కూడా తన ముద్ర వేయాలని చూస్తున్నార

నిఖిల్ మాత్రమే కాదు, గత కొన్ని సంవత్సరాల్లో టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖ హీరోలు ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో అడుగుపెట్టారు. రానా నాయుడు వెబ్‌సిరీస్ తో ఇప్పటికే వెంకటేష్, రానా ఓటీటీ లోకి ఎంట్రీ ఇచ్చి, ఆడియన్స్ ను అలరించారు. ఇక నాగ చైతన్య దూత అనే వెబ్‌సిరీస్ ద్వారా ఓటీటీలో అడుగుపెట్టి తనలోని ఇంటెన్స్ యాక్టర్‌ను చూపించారు. ఈ సిరీస్‌కు విమర్శకుల ప్రశంసలు లభించాయి. ప్రయోగాలు చేయడానికి రెడీ సత్యదేవ్ కూడా పలు డిజిటల్ ప్రాజెక్టులతో ఓటీటీలో తన రేంజ్‌ను విస్తరించారు. థియేటర్లలో మాత్రమే కాకుండా, ఓటీటీ వేదికల ద్వారా కథల ఎంపికలో ప్రయోగాలు చేయడానికి హీరోలు ఆసక్తి చూపుతున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ కు పెరుగుతున్న ప్రాధాన్యం, పాన్ ఇండియా రీచ్, భాషా అవరోధాల తొలగింపు వంటి అంశాలు స్టార్ హీరోలను ఈ వైపు ఆకర్షిస్తున్నాయి. థియేట్రికల్ మార్కెట్‌కు పరిమితమైన కలెక్షన్లకు బదులుగా, డిజిటల్ ద్వారా గ్లోబల్ ఆడియెన్స్‌ను చేరుకునే అవకాశముండటం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు ఇప్పుడు నిఖిల్ కూడా అదే దారిలో అడుగులు వేస్తుండటం విశేషం. ఇప్పటికే కార్తికేయ 3, ది ఇండియా హౌస్ వంటి ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఆయన, ఓటీటీ ద్వారా మరింత విభిన్నమైన కథాంశాలను అన్వేషించేందుకు సిద్ధమవుతున్నారు.

# ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.

------



# దీపిక అవకాశాలు చేజార్జు కుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

-------------------

# కామెడీలో కథాత్మక జోడింపు

## విష్ణు విన్యాసం మూవీ





శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు.

# ది కేరళ స్టోరీ 2' చిత్రం విడుదలకు మార్గం సుగమం..

## స్టే ఎత్తివేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

'ది కేరళ స్టోరీ 2' సినిమా విడుదల కాకుండా కేరళ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను డివిజన్ బెంచ్ ఎత్తివేసింది. దీంతో ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. ఈ చిత్రం విడుదల కాకుండా హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల స్టే ఇచ్చింది. సీబీఎఫ్‌సీ తీరును తప్పుబడుతూ సినిమాను పునఃపరిశీలించాల్సిందిగా ఆదేశించింది. 15 రోజుల పాటు సినిమాపై స్టే విధించింది.సింగిల్ బెంచ్ తీర్పును చిత్ర నిర్మాత కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. ఈరోజు సాయంత్రం వరకు ఇరువర్గాల తరపున సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ పీవీబాలకృష్ణన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేసింది.2023లో విడుదలైన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్ 'ది కేరళ స్టోరీ 2' రూపొందింది. దీనికి కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా, విపుల్ అమృత్ లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్త, అదితి బాటియా, ఐశ్వర్య ఓజా ఈ చిత్రంలో నటించారు. నిజ జీవితంలో జరిగిన అంశాలతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 27న విడుదల చేస్తామని చిత్ర బందం ప్రకటించగా, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో వాయిదా పడింది. ఈరోజు డివిజన్ బెంచ్ తీర్పుతో ఈ సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి.

# 'డెకాయిట్' కోసం వరంగల్ భద్రకాళి ఆలయంలో అడివి శేష్



విడుదలకు ముందు వరంగల్ భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు శేష్, మృణాల్‌పై చిత్రీకరించిన 'రుబరు' అనే రొమాంటిక్ సాంగ్ విడుదల ప్రేమ, ప్రతీకారం నేపథ్యంలో పాన్ ఇండియా స్థాయిలో ఏప్రిల్‌లో రిలీజ్ వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ హీరో అడివి శేష్ తన తదుపరి చిత్రం 'డెకాయిట్' ప్రమోషన్లను వినూత్నంగా ప్రారంభించాడు. ఏప్రిల్‌లో సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, చిత్ర బృందం వరంగల్‌లోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, ఈ సినిమా తనకెంతో ప్రత్యేకమని, కథ ప్రారంభ దశ నుంచే తాను భాగస్వామిని అయ్యానని తెలిపాడు.ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రంలోని తొలి పాట 'రుబరు'ను విడుదల చేశారు. అడివి శేష్, కథానాయిక మృణాల్ ఠాకూర్‌పై ఈ పాటను చిత్రీకరించారు. ఈ రొమాంటిక్ గీతం సినిమాలోని భావోద్వేగాలను చక్కగా ప్రతిబింబిస్తుందని అడివి శేష్ అన్నాడు. "ప్రేక్షకులతో ఈ కథను పంచుకునే ముందు, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలనుకున్నాను. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఏప్రిల్‌లో మీరందరూ చూస్తారని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నాడు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613